క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నాయకుడికి ఘన నివాళి



కొండారెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

పొన్నలూరు: మండలంలోని కల్లూరివారిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కల్లూరి వెంకట కొండారెడ్డి శనివారం మరణించగా ఆయన మృతదేహాన్ని మంత్రి ఆదిమూలపు సురేష్ ఆదివారం ఉదయం సందర్శించి నివాళులర్పించారు. కొండారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే రాజోలుపాడు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మల్లెల అనిత కుటుంబ సభ్యులను మంత్రి సురేష్ పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మార్తాల వెంకటేశ్వరరెడ్డి, నారపురెడ్డి మహేష్, డీలర్ రూబేన్, ఫీల్డ్ అసిస్టెంట్ ఐజాక్ డేవిడ్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం



గ్రంథాలయంలో పుస్తకాలు చదువుకుంటున్న విద్యార్థులు

టంగుటూరు: విద్యార్థులు విజ్ఞానాన్ని సముపార్జించుకునేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని లైబ్రేరియన్ గుమ్మడి వర్ధనరాజు పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రతి ఆదివారం తప్పనిసరిగా గ్రంథాలయానికి పంపాలని సూచించారు.

పుస్తకాలు నిరంతరం చదవాలి



ఉలవపాడు గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

ఉలవపాడు: విద్యార్థులు పుస్తకాలు నిరంతరం చదవాలని గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం లభిస్తుందన్నారు. గ్రంథాలయాలకు వచ్చి అన్ని రకాల పుస్తకాలు చదవడం వల్ల మంచి నైపుణ్యం వస్తుందన్నారు. విద్యార్థులతో నీతికథలు, మహనీయుల చరిత్రను చదివించారు. ఖాళీ సమయంలో గ్రంథాలయానికి రావాలని తెలియచేశారు.

భక్తిశ్రద్ధలతో పాల పొంగళ్లు



అమ్మవారికి పొంగళ్లు సమర్పించేందుకు బారులు తీరిన మహిళలు

కందుకూరు: గ్రామదేవత అంకమ్మతల్లి పాల పొంగళ్ల వేడుక ఆదివారం అత్యంత వైభవంగా సాగింది. అమ్మవారిని దర్శించుకుని పొంగళ్లు సమర్పించేందుకు పట్టణంలోని మహిళలు పెద్ద ఎత్తున బారులు తీరారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కోడిపందెం జూదరుల అరెస్ట్



పట్టుబడిన వారితో ఎస్ఈబీ అధికారులు

ముండ్లమూరు: మండలంలోని తమ్మలూరు గ్రామ సమీపంలో ఆదివారం కోడిపందాల స్థావరంపై దర్శి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) అధికారులు దాడి చేశారు. గ్రామ శివారు ప్రాంతం చిలకలేరు వద్ద కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఎస్ఈబీ సీఐ బి. సుందరరామయ్య తెలిపారు. ఈ దాడిలో కోడి పందేలు నిర్వహిస్తున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి ఆరు కోళ్లు, పది పందెం కోడి కత్తులు, 8460 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను దర్శి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన

- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే సీఎం కావాలి
- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్



ఇంటింటి ప్రచారంలో దద్దాల నారాయణ యాదవ్, చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన నవరత్నాల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పట్టణంలోని రెండో వార్డులో కౌన్సిలర్, జేసీఎస్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందచేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందని వివరించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. టీడీపీ పాలనలో దోచుకో.. దాచుకో... పంచుకో.. తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేమి లేదన్నారు. 14 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల పొత్తుల జిమ్మిక్కులతో మీ ముందుకు వస్తున్నాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు మాయమాటలు నమ్మితే నట్టేట మునిగినట్లేనని తెలిపారు. టీడీపీ హయాంలో రాష్ట్రం అధోగతి పాలైందని ఘాటుగా విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో పచ్చచొక్కాల వారికే సంక్షేమ ఫలాలు దక్కేవని, కానీ నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. అర్హతే ప్రమాణికంగా జల్లెడ పట్టి మరీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ దేనన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సామాజిక సాధికరత జరుగుతుందన్నారు. బీసీలకు పెద్ద పీట వేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ దేనన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, జి.అబ్రహం లింకన్, ఖాజా, చింతం శ్రీను, దాసరి మురళీ, పెన్నా ఏడుకొండలు, ఎస్‌కే షరీఫ్, పెద్ద రసూల, శ్రీను, శ్రీకాంత్, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, శ్రీరాం సతీష్, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, కటికల వెంకట రత్నం, మన్సూర్, శ్రీను, వెంకట్రావ్, రామసుబ్బారెడ్డి, న్యాయవాదులు ఫయాజ్, సుమైర్, దాసరి మల్యాద్రి, నాగమణి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, మున్నా, జిలాని, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



హెచ్ఎంపాడులో పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

కందుకూరు రూరల్: పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇచ్చిన సమయానికి కచ్చితంగా హాజరు కావాలని డిప్యూటీ డీఈఓ ఏ.శ్రీనివాసరావు తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 18 పరీక్షా కేంద్రాలలో 3038 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో గదుల్లో బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే పరీక్షకు 9 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి వెళ్లాల్సి ఉంటుందన్నారు. మంచినీరు, మెడికల్ సిబ్బంది పరీక్ష అయిపోయే వరకు పరీక్ష కేంద్రం వద్దే ఉంటారని చెప్పారు. పరీక్షా హాల్ టిక్కెట్ చూపిస్తే ఆర్టీసీ బస్‌లలో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ముందుగానే పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని చెప్పారు.

ఉలవపాడు: మండల పరిధిలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ ప్రసాదరావు తెలిపారు. మండలంలో మొత్తం 5 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ 5 సెంటర్లలో 543 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఉలవపాడులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీసాయి హైస్కూల్, చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 12 మంది చీఫ్‌లు, 40 మంది సిబ్బంది పరీక్షలలో విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

వలేటివారిపాలెం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 210 మంది, పోకూరు ఉన్నత పాఠశాలలో 230 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని ఎంఈఓ మల్లికార్జున్‌రావు తెలిపారు. వలేటివారిపాలెం సెంటర్‌కు చుంచి మోడల్ స్కూల్ విద్యార్థులు, కస్తూరిబా పాఠశాల బాలికలు, వలేటివారిపాలెం పాఠశాల విద్యార్థులకు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. అలాగే పోకూరు సెంటర్‌కు శాఖవరం, నలదలపూరు, పోకూరు సిద్దార్థ, లింగసముద్రం మండలంలోని వీఆర్‌కోట పాఠశాలు విద్యార్థులు పరీక్షలు హాజరవుతారన్నారు.

గుడ్లూరు: పదో తరగతి పరీక్షలకు రెండు కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, శ్రీచైతన్య పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. మండలంలో 357 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారన్నారు. జెడ్పీహెచ్ఎస్‌లో 180 మంది, శ్రీ చైతన్య పాఠశాలలో 177 మంది హాజరవుతారన్నారు. జెడ్పీహెచ్ఎస్ చీఫ్‌గా కోటేశ్వరరావు, డిపార్టుమెంట్ అధికారిగా సుధాకరరావు, శ్రీ చైతన్య స్కూల్ లో చీఫ్‌గా వెంకటేశ్వరావు, డిపార్టుమెంటల్ అధికారిగా చినవెంకయ్యను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలు జరుపుతామని ఆయన పేర్కొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పామూరు: పదో తరగతి పరీక్షలు జరుగుతున్న పామూరు, సీఎస్‌పురం, వెలిగండ్ల మండలాల పరిధిలోని 9 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సీఐ ఎం రామానాయక్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లే మార్గాల్లో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో వ్యాపార సముదాయాలకు, జెరాక్స్, కంప్యూటర్ సెంటర్లను తీసి ఉంచరాదన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరికి సెల్‌ఫోన్, ల్యాప్‌ట్యాప్‌లకు అనుమతి లేదన్నారు. ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందితో భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పామూరు మండలంలోని 5 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 721 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా పామూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాల కేంద్రంలో 100 మంది, శ్రీచైతన్య కేంద్రంలో 153, ఇటీఎస్‌అండ్‌ఎల్ కేంద్రంలో 156, వివేకా బాయ్స్ కేంద్రంలో 198, బొట్లగూడూరు జెడ్పీహెచ్ఎస్‌లో 114 మంది విద్యార్థులను ఆయా కేంద్రాలకు కేటాయించారు.

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురంలోని రెండు నిర్దేశితా పరీక్షా కేంద్రాల్లో సోమవారం నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల పరీక్షా కేంద్రంలో 230 మంది విద్యార్థులు, రత్నం జూనియర్ కళాశాల కేంద్రంలో 133 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు సీఎస్‌లు, డీఓలు తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు.

వెలిగండ్ల: మండలంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని ఎంఈఓ దాసుప్రసాదు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మొదటి పరీక్షా కేంద్రంలో 210 మంది విద్యార్థులు, రెండో పరీక్షా కేంద్రంలో 210 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

టంగుటూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భాష్యం హైస్కూలు, శ్రీచైతన్య హైస్కూల్, మర్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేశామని ఎంఈఓ–2 బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నాలుగు పరీక్ష కేంద్రాల్లో 552 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు.

జరుగుమల్లి: జరుగుమల్లి, కామేపల్లిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో 387 మంది టెన్త్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఎంఈఓ బి.నాగేంద్రవదన్ తెలిపారు. ఆదివారం ఉదయం పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించామని, అలాగే వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

హనుమంతునిపాడు: పదో తరగతి పరీక్ష కేంద్రాల్లోని వసతులను ఎంఈఓలు జి.పెద్దిరాజు ఎస్ రమణయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. మండలంలో 302 మంది పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్లుగా ఆదినారాయణ, రామారావు, డిపార్టుమెంట్ అధికారులుగా టి.గురవయ్య, నరసింహారావులను నియమించామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

వల్లూరమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వల్లూరమ్మ తల్లి



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజ, గోత్రనామార్చన చేశారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వల్లూరమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసులు, ఆలయ ఈఓ సుబ్బారావు, అర్చకులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పోలేరమ్మకు విశేష పూజలు

జరుగుమల్లి: ప్రసిద్ధిగాంచిన కామేపల్లి పోలేరమ్మ దేవాలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాల అనంతరం పోలేరమ్మను ఆలయ అర్చకులు శ్రీధర శ్రీనివాస శర్మ ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కుంకమ పూజ, గోత్ర నామార్చనలో పాల్గొన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈఓ రావెళ్ల శివశంకర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

యువకుడికి ఆర్థిక సాయం

గుడ్లూరు: మంలంలోని రాళ్లపాడు గ్రామానికి చెందిన టి.మదన్‌కుమార్ పక్షవాతంలో రెండు కాళ్లు, చేతులు, శరీరం సహకరించని పరిస్థితిలో మంచడంలో ఉండటంతో 2018 డీఎస్సీ తెలుగు సేవాసదన్ వ్యవస్థాపకులు నాగిశెట్టి మాల్యాద్రి ఆ కుటుంబానికి నిత్యావసరాలు,గ్యాస్‌సిలిండర్ రూ.5 వేల నగదు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, మహానివేదన



గోపూజ నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న నాయకులు, భక్తులు



మహానివేదనతో ప్రదక్షిణలు చేస్తున్న అర్చకులు, నాయకులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన కార్యక్రమం అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాదుశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం గోవుకు శాస్త్రోక్తంగా అర్చకులు గోపూజ నిర్వహించారు. ఈసందర్భంగా భజంత్రీల మేళతాళాల నడుమ మహా నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ముడుమాల నారాయణరెడ్డి, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

వైఎస్సార్ సీపీలో భారీ చేరికలు

కందుకూరు: పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ వాసులు భారీ ఎత్తున ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఆదివారం రాత్రి స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 130 కుటుంబాల వరకు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మెడబలిమి శ్రీనివాసులు, ఉదయ్ తేజ, లక్ష్మీ, పత్రే వెంకటేశ్వర్లు, స్వర్ణ మాచర్ల, ఈదర మాధవరావు, ఈదర మనోహర్, సాదు రాజా, బూసి శంకర్, బూసి సుబ్బయ్య, బూసి ఎలమందమ్మ, బూసి పేరమ్మ, కవిత, అంబటి లక్ష్మీ, సాదు పద్మ, గారపటి పద్మ, మామిడి శ్రీనుతో పాటు పలు కుటుంబాలు పార్టీలో చేరాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, పల్నాటి చెన్నయ్య, డీసీహెచ్. మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన మాజీ ఎంపీటీసీ

కందుకూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు క్రమంగా నాయకుల మద్దతు పెరుగుతోంది. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్ సీపీలో చేరిపోతున్నారు. దీనిలో భాగంగా వలేటివారిపాలెం మండలం పోకూరు గ్రామానికి చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ చినఅంకయ్య, మరో 15 కుటుంబాలకు చెందిన వారు ఆదివారం బుర్రా సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బుర్రా వీరికి మెడలో పార్టీ కండువాలు వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, అన్ని విధాలా అండగా ఉంటానని ఈ సందర్భంగా బుర్రా హామీ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.

19న నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం



కరపత్రం ఆవిష్కరిస్తున్న బుర్రా

కందుకూరు: వైఎస్సార్ సీపీకి మద్దతుగా పామూరు రోడ్డులోని త్యాగరాజు స్వామి గుడిలో ఈ నెల 19న నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం సమావేశం ప్రచార కరపత్రాలను వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం బుర్రా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో సమాజంలో సేవకులుగా ఉన్న నాయీ బ్రాహ్మణులను పాలకులుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. బీసీల తోకలు కత్తిరిస్తానంటూ అవమానకరంగా మాట్లాడిన చంద్రబాబునాయుడికి, జగన్‌మోహన్‌రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెంట నడవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది జె.వసంతలక్ష్మి, నాయీబ్రాహ్మణ నేతలు కొచ్చెర్ల చిరంజీవి, ద్రోణాదుల మాల్యాద్రి, చింతలపూడి సురేష్, కొచ్చెర్ల నాగరాజు, చింతలపూడి సుధాకర్, కందుకూరి రమణయ్య, కరేటి సుబ్బారావు, ద్రోణాదుల మణిబాబు, గోనుగుంట శ్రీను, పోట్లూరి హరిబాబు, కొణిజేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి పలువురు మద్దతు



బుర్రాకు మద్దతు తెలుపుతున్న జానపద కళాకారుడు కిన్నెర బ్రహ్మయ్య తదితరులు

కందుకూరు: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీకి రోజు రోజుకు మద్దతు పెరుగుతోంది. ఆదివారం పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కలిసి మద్దతు తెలిపారు. లింగసముద్రం మండలం వీరరాఘవుని కోట గ్రామానికి చెందిన జానపద కళాకారుడు, పల్నాటి వీరచరిత్ర కథకుడు, తెలంగాణ రాష్ట్ర జానపద పురస్కార గ్రహీత కిన్నెర బ్రహ్మయ్య బుర్రాను కలిసి తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్యను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం కళాకారులను గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. బ్రహ్మయ్యతో పాటు కిన్నెర నరశింహ, బి వెంకటేశ్వర్లు, సవలం జోజయ్య, శింగయ్య, కిన్నెర శింగయ్య, కేశవులు, హరిచంద్ర, దారంశెట్టి హరిగుప్తా, దారంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్, హుస్సేన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఆవుల జయరాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న సోమయ్య, చిన్న ఏడుకొండలు, రవి, రాము, పేర్ల శ్రీను, రెడ్డిపాలెం యూత్ బుర్రాను కలిసి మద్దతు తెలిపారు.

బుర్రాకు బ్రహ్మరథం



ఎర్రగుంటపాలెంలో ఇంటింటి ప్రచారంలో బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పుట్ట ఏరియాలో ఎర్రగుంటపాలెం వద్ద ఇంటింటి ప్రచారంలో కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్‌కు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ మళ్లీ ఒకసారి వైఎస్సార్ సీపీకి అవకాశం ఇచ్చి రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ మహా యజ్ఞానికి తోడ్పాటునందించాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన చేయూత, అమ్మఒడి, నాడు నేడు, కార్యక్రమాలు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ చూడని మార్పులు వచ్చాయన్నారు. నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని గెలిపిస్తే జగనన్నను గెలిపించినట్లేనన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ముందుకు వస్తూ తప్పక మీరే గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎర్రగుంటపాలెం పెద్దలు, వృద్ధులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.రఫీ, వైఎస్సార్ సీపీ నేతలు నగళ్ల నారయ్య, షేక్ మస్తాన్ వలీ, డబ్బుకొట్టు మల్లికార్జున, ఫ్యాషన్ హరీ శివ, ఎలికా వెంకట్రావు, గణేషం గంగిరెడ్డి, డీసీహెచ్.మాలాకొండయ్య, దాసరి మాల్యాద్రి, ప్రసన్న కుమారి, షేక్ బికారి, పీవీ.రమణయ్య, నాగూర్, పరిశుద్ధరావు, చీమకుర్తి కృష్ణారెడ్డి, షేక్ రహీం, కార్యకర్తలు, అభిమానాలు పాల్గొన్నారు.